మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 160
పేజీలు : 2

ఆదివారం 04 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook


## ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్‌లు

- 14మంది మావోయిస్టులు హతం

**టి మీడియా, జనవరి 3 , సుక్మా :**



ఛత్తీస్‌గఢ్‌లో శనివారం భద్రతా బలగాలు జరిపిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది నక్సలైట్లు మరణించారు. సుక్మా జిల్లాలో 12 మందికి పైగా మావోయిస్టులు హతమవగా, బీజాపూర్ జిల్లాలో ఇద్దరిని పోలీసులు మట్టుబెట్టారు. ఈ ఎదురుకాల్పుల్లో కుంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు మ ృతి చెందినట్లు తెలుస్తోంది.

**సుక్మా జిల్లాలో ఎన్‌కౌంటర్**

సుక్మా జిల్లాలో మావోయిస్టు కేడర్ల ఉనికి గురించి అందిన సమాచారం ఆధారంగా ఛత్తీస్‌గఢ్?లోని డీఆర్?జీ బ ృందం ఆపరేషన్ నిర్వహించాయి. జిల్లా దక్షిణ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉదయం 5 గంటల ప్రాంతంలో ఈ కాల్పుల ఘటన జరిగిందని ఓ సీనియర్? పోలీసు అధికారి పేర్కొన్నారు. ఘటనా స్థలి నుంచి పలువురి నక్సలైట్ల మ ృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు.

**బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్**

మరోవైపు, బస్తర్? డివిజన్?లోని నక్సల్? ప్రభావిత బీజాపూర్? జిల్లాలో భద్రతా దళాలు, మావోయిస్టుల ఏరివేత ఇంకా? కొనసాగుతోంది. ఇప్పటివరకు ఇద్దరు మావోయిస్టులు మ ృతి చెందారని, వారి మ ృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో బస్తర్? ఐజీ సుందర్?రాజ్ ఎన్?కౌంటర్?కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా ఆపరేషన్? నిర్వహించామన్నారు. ఆపరేషన్? పూర్తైన తర్వాత ఎన్?కౌంటర్?కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

**దాదాపు 256 మంది మావోలు మృతి**

గతేడాది జనవరి నుంచి డిసెంబర్? మధ్య బస్తర్? డివిజన్?లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్?కౌంటర్లలో దాదాపు 256 మంది మావోలు మ ృతి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్?ఎంజీ, ఐఎన్?ఎస్?ఏఎస్?, ఎస్?ఎల్?ఆర్? వంటి ఆటోమేటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్? లాంచర్లు, సింగిల్? షాట్? రైఫిల్స్, కార్బైన్?లతో సహా వివిధ రకాల ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే వీటిలో కొన్నింటిని ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరావాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు.అంతకుముందు, బస్తర్ ప్రాంతంలో మావోయిజం చివరి దశలో ఉందని సుక్మా జిల్లా ఐజీ అన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిరీ?త సమయంలోపు బస్తర్?లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ఆయన పేర్కొన్నారు.

**మవోయిస్టులను తుదిముట్టిస్తాం**

ఇదిలా ఉండగా 2026 మార్చి 31 నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇదివరకే ప్రకటించారు. ఆపరేషన్? కగార్?, మావోల ఏరివేతే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. మావోయిస్టులతో ప్రభుత్వం ఇక ఎటువంటి చర్చలు జరపదని, ఆయుధాలు వదిలేసి

మిగతా 2లో..

# పాలమూరును నిర్లక్ష్యం చేశారు

- అన్యాయం చేసింది బీఆర్ఎస్ పెద్దలే
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టి మీడియా, జనవరి 3 , హైదరాబాద్ బ్యూరో :**



పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో ఉత్తమ్ కుమార్ పవర్? పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్?) ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్(సమగ్ర ప్రాజెక్టు నివేదిక) సమర్పించిందని ఆయన వివరించారు. గత బీఆర్ఎస్? ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని ఉత్తమ్? కుమార్ రెడ్డి విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు(బీఆర్ఎస్? ప్రభుత్వ హయాంలో) పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఉత్తమ్? కుమార్? రెడ్డి తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారన్నారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే మళ్లీ ఆఫ్ చేశారని ఉత్తమ్? కుమార్? రెడ్డి ఎద్దేవా చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిందని, కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి పాలమూరును నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు.

**పాలమూరు అంచనాలు తగ్గించారు**

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారని ఉత్తమ్? కుమార్ రెడ్డి తెలిపారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారన్నారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేదని వివరించారు. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లమని ఉత్తమ్? కుమార్? రెడ్డి అన్నారు. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్?ను రూపొందించారని బీఆర్ఎస్?పై మండిపడ్డారు.ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారన్నారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేదన్న ఉత్తమ్? కుమార్ రెడ్డి 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లమన్నారు. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగిందని తెలిపారు. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు.




**రాష్ట్రానికి అన్యాయం చేశారు**

తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని ఉత్తమ్? కుమార్?రెడ్డి తెలిపారు. పనులను నిలిపివేయించామన్నారు. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో అధిక నీటిని వాడుకున్నామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల(ఇరిగేషన్) ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు వ్యయం చేశారన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉందన్న ఆయన తమ ప్రభుత్వం వచ్చాక 550 టీఎంసీలు నీరు కావాలని వాదించామన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ ప్రక్రియ పెండింగ్‌లో ఉందని మంత్రి ఉత్తమ్? కుమార్? తెలిపారు.ఏపీ తరలిస్తుంటే చూస్తూ కూర్చున్నారు : ఆంధ్రప్రదేశ్ సర్కారు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం చూస్తూ కూర్చుందని ఉత్తమ్? కుమార్?రెడ్డి ధ్వజమెత్తారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు.

## తెలుగును కాపాడుకునే బాధ్యత మనదే

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ

**టి మీడియా, జనవరి 3 , విజయవాడ :**




మాత ృభాషపై ప్రతి ఒక్కరూ రుణం తీర్చుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ తెలిపారు. భాషపై మమకారం కూడా బంధుత్వమేనని చెప్పారు. నగరాల్లో తెలుగుభాష తగ్గిపోతోందని ప్రస్తుతం ఉన్న ఒకటి రెండు తరాలు భాష పరిరక్షకులు కావాలని విజయవాడ పుస్తక మహెూత్సవ ప్రారంభ సభలో జస్టిస్ శ్రీనరసింహ ఆకాంక్షించారు.

**36 ఏళ్లుగా కొనసాగించడం సామాన్యమైన విషయం కాదు**

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 36వ విజయవాడ పుస్తకమహెూత్సవానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. బీవీ పట్టాభిరామ్ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేసి చిత్రపటానికి జస్టిస్? శ్రీనరసింహ నివాళులు అర్పించారు. ప్రతి మంచి పుస్తకానికీ తనదైన వ్యక్తిత్వం ఉంటుంది, అలాగే జీవలక్షణం కూడా ఉంటుందని తెలిపారు. చాలా పుస్తకాలు తక్కువ రోజుల్లోనే చనిపోతున్నా కొన్ని పుస్తకాలు దీరౌయుష్షుగా ఉ ం ట ు న్నా య ు ని అ న్నా ర ు . పా ం ́ క ు ల తో పుస్తకాలుతమదైనాబాంధవ్యాన్నిపెంపొందించుకుంటాయన్నారు.ప్రతిషా'త్మకమైన పుస్తకమహెూత్సవాన్ని ప్రారంభించే అవకాశంతనకు లభించడం అద ృష్టమన్నారు. అంతేకాకుండా కవిసామ్రాట్ విశ్వనాథసత్య నారాయణపద్యాన్ని ఆయన ప్రస్తావించారు. తన విద్యాభ్యాసమంతా ఆంగ్లమాధ్యమంలో జరిగిందని చెప్పారు. తెలుగు మాట్లాడితే తరగతుల్లో కొట్టేవారని తెలిపారు. తన తండ్రి సూచన మేరకు ఈనాడు పత్రికను తెప్పించుకుని తెలుగు చదవడం, రాయడం నేర్చుకున్నానని జస్టిస్ శ్రీనరసింహ వెల్లడించారు. పుస్తకాలు చదవడం అనే సంస్క ృతిని తర్వాతి తరాలకు అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని విజ్ఞప్తి చేశారు. పుస్తక మహెూత్సవాన్ని 36 ఏళ్లుగా కొనసాగించడం సామాన్యమైన విషయం కాదంటూ నిర్వాహకులను అభినందించారు. పిల్లలు పుస్తకాలు చదివేలా పుస్తక మహెూత్సవాన్ని సందర్శించేలా తల్లిదండ్రులు వారిని తీసుకురావాలని కోరారు.

**నిజమైన పాఠకులంతా పుస్తకాలవైపు మళ్లుతున్నారు**

రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కె. రఘురామక ృష?ంరాజు సభకు అధ్యక్షత వహించారు. ఎలక్ట్రానిక్ తెరలపై పుస్తకాలను చదవడం ఇబ్బందికరమైంది అందుకే నిజమైన పాఠకులంతా మళ్లీ పుస్తకాలవైపు మళు ్లతున్నారని కె. రఘురామక ృష?ంరాజు అన్నారు. త్వరలో టికెట్టుకొనైనా పుస్తక మహెూత్సవాలకు హాజరయ్యే స్థాయిలో పుస్తకాల పట్ల ఆదరణ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పుస్తకమహెూత్సవానికి స్థలం కేటాయించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించేలా తనవంతు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను పునరుజ్జీవింపజేయాలని, ప్రభుత్వాలకున్న పరిమితులను అర్థం చేసుకుంటూ, ఈ పనికి రాష్ట్రంలోని భాషాభిమానులూ, పుస్తకప్రియులంతా నడుంకట్టాలని పిలుపునిచ్చారు.


**ఘనత పుస్తకాలదే**

సాహిత్య అకాడమీ పురస్కార విజేత డాక్టరు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ పుస్తక ప్రచురణకర్తలు రచయితలకు పురుడుపోసే మంత్రసానిలాంటివాళ్లన్నారు. గూగుల్ గురువుకు ప్రత్యామ్నాయం కాదన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీపీఎం జాతీయ నాయకులు కె. నారాయణ మాట్లాడుతూ కొత్త రాజధాని అమరావతిలో పుస్తకమహెూత్సవానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయోద్యమమే స్వాతంత్ర్యోద్యమానికి దారి తీసిందని గుర్తుచేశారు. పుస్తకాలను సమాజానికి మరింత అందుబాటులోకి తేవడం పుస్తకమహెూత్సవాల వల్లనే సాధ్యమన్నారు. స్వరాజ్యమైదానాన్ని పుస్తకమహెూత్సవానికీ ప్రజలకు దూరం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వ నిర్వాకంపై తనదైన శైలిలో నారాయణ మండిపడ్డారు. పుస్తక పఠనం పట్ల యువత ఆసక్తి పెరుగుతోందని ఇటీవల హైదరాబాద్‌లో విజయవంతమైన పుస్తక ప్రదర్శన నిదర్శనంగా పత్రికా సంపాదకులు కె. రామచంద్రమూర్తి తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెస్కో ప్రచురణ సంస్థ అధినేత విజయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పుస్తక మహెూత్సవ సంఘం అధ్యక్షులు టి. మనోహర్‌నాయుడు, కార్యదర్శి కె. లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈనెల 12వ తేదీ వరకు జరగనున్న ఈ పుస్తక మహెూత్సవంలో మొత్తం 314 స్టాళ్లను ఏర్పాటు చేశారు.తెలుగు మాట్లాడితే తరగతుల్లో కొట్టేవారు. నా తండ్రి సూచన మేరకు ఈనాడు పత్రికను తెప్పించుకుని తెలుగు చదవడం, రాయడం నేర్చుకున్నాను. తెలుగును కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. ప్రతి మంచి పుస్తకానికీ తనదైన వ్యక్తిత్వం ఉంటుంది, అలాగే జీవలక్షణం కూడా ఉంటుంది. చాలా పుస్తకాలు తక్కువ రోజుల్లోనే కనబడకుండాపోతున్నా కొన్ని పుస్తకాలు మాత్రం చిరకాలం ఉంటున్నాయి. పాఠకులతో పుస్తకాలు తమదైనా బాంధవ్యాన్ని పెంపొందించుకుంటాయి. ప్రతిషా'త్మకమైన పుస్తకమహెూత్సవాన్ని ప్రారంభించే అవకాశం నాకు లభించడం అద ృష్టం" - జస్టిస్ శ్రీనరసింహ, సుప్రీంకోర్టు న్యాయ మూర్తి.

# ఏపీలో పెట్టుబడుల ఊపు

- కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం
- సీఎం చంద్రబాబు

**టి మీడియా, జనవరి 3 , అమరావతి :**



దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా రాష్ట్రం మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం వాటా ఏపీ దక్కించుకున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని వ్యాఖ్యానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని అన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు.

**పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు**

దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన, ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం క ృతజ్ఞతలు తెలిపారు.విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బ ృందం చేసిన క ృషిని ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా భవిష్యత్ అభివ ృద్ధికి పునాదిగా అభివరి?ద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వ ృద్ధిపై ప్రభుత్వం మరింత ద ృష్టి పెట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

**అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్**

ఏపీ తర్వాత స్థానాల్లో ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) ఉన్నాయి. గతంలో ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, ఒడిశాలను దాటి పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ 9.5 శాతం, గుజరాత్ 7.1 శాతం పెట్టుబడులతో ఆ తర్వాత స్థానాల్లో నిలిచాయి.

**సీఐఐ భాగస్వామ్య సదస్సులో 613 ఒప్పందాలు**

విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రంతో దేశవిదేశాల పెట్టుబడిదారులు 613 ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని గతంలో సంబంధిత అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీటి ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భాగస్వామ్య సదస్సులో దాదాపు 5,587 మంది పాల్గొని కలసికట్టుగా విజయవంతం చేశారు.


**బ్యాటరీ తయారీ యూనిట్**

పెట్టుబడుల సదస్సుకు ముందే జరిగిన ఎంఓయూల ద్వారా భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. పలు కీలక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రెన్యూ పవర్, 'హీరో ఫ్యూచర్ ఎనర్జీస్', యాక్సిస్ ఎనర్జీ' ఉన్నాయి. ఓర్వకల్లులో సాలిడ్ స్టేట్ బ్యాటరీ పరిశ్రమ, కుప్పంలో పాదరక్షల తయారీ యూనిట్ కి తైవాన్ సంస్థలు ముందుకు వచ్చాయి. కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపంలో జాయింట్ వెంచర్ ద్వారా ఎడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఈ-జౌల్ ఇండియా ముందుకు వచ్చింది. 19వేల 500 కోట్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఆర్థిక అభివ ృద్ధి బోర్డు(ఈడీబీ)తో ఒప్పందం చేసుకుంది.కుప్పంలో 400 కోట్లతో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు అలీజియన్స్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పాదరక్షల తయారీ సంస్థ పౌ చెన్ గ్రూప్ ఓ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సర్ యూనిట్ల ఉత్పత్తికి క్రియేటివ్ సెన్సర్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించాలని కోరిన సంగతి తెలిసిందే.

## గిరి ప్రదక్షిణకు రోడ్డు మొదలుపెట్టండి

- కొండగట్టులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

**టి మీడియా, జనవరి 3 ,జగిత్యాల :**



ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్? కల్యాణ్? తెలంగాణలోని జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. స్వామివారిని దర్శించుకున్న పవన్?కల్యాణ్?కు అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను జనసేనానికి ఇచ్చారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అభివ ృద్ధి పనులు ప్రారంభిస్తున్నారంటే దేవుడి దయ ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్? కల్యాణ్? అన్నారు. కొండగట్టు అంజన్నపై నాకు అపారమైన నమ్మకం ఉందని చెప్పారు. కొండగట్టు అంజన్న నాకు పునర్జన్మ ఇచ్చారని తెలిపారు. విద్యుత్ ప్రమాదం నుంచి ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామినే నన్ను కాపాడారని వివరించారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరడం జరిగిందని అన్నారు. టీటీడీ సభ్యులు, నాయకుల సమష్టి క ృషితోనే ఇది సాధ్యమైందన్నారు.

**బలమైన సంకల్పం ఇది**

భక్తుల కోసం కోరుకున్న బలమైన సంకల్పమిది అని తెలియజేశారు. కొండగట్టు ఆలయాభివ ృద్ధికి మరితం క ృషి చేస్తానని ప్రకటించారు. ఆంజనేయస్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం మా అద ృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారి గిరి ప్రదక్షిణకు తన వంతు సహకారం చేస్తానని పవన్? కల్యాణ్? స్పష్టం చేశారు. గిరి ప్రదక్షిణకు రోడ్డు మొదలుపెట్టండి నేను కరసేవ చేస్తానని జనసేన అధినేత పవన్? కల్యాణ్? హామీ ఇచ్చారు.

**ఏపీ సీఎం చంద్రబాబు వెంటనే ఆమోదం**


కొండగట్టులో ఆంజనేయ భక్తులు దీక్షలు విరమించేందుకు సత్రం నిర్మాణం కోసం పవన్ కల్యాణ్ టీటీడీ బోర్డుకు లేఖ రాయగా, లేఖను సీఎం చంద్రబాబు ద ృష్టికి తీసుకెళ్తే వెంటనే ఆమోదించారని టీటీడీ ఛైర్మన్? బి.ఆర్.నాయుడు తెలిపారు. టీటీడీ బోర్డు సమావేశంలో ఈ నిర్మాణాలకు వెంటనే అనుమతి ఇచ్చామన్నారు.

**జనసేన కార్యకర్తలతో సమావేశం**

కొండగట్టు అంజన్న స్వామి దర్శనం, టీటీడీ నిర్మిస్తున్న 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం నాచుపల్లి శివారులోని బ ృందావనం రిసార్ట్?లో జనసేన కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. మరోవైపు ఇటీవల జరిగిన గ్రామ సర్పంచి ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులతో జనసేన అధినేత పవన్?కల్యాణ్? సమావేశమయ్యారు. మధ్యాహ్నం తిరుగు ప్రయాణమయ్యారు. ఏపీ డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. రెండు రోజుల నుంచి జనసేన కార్యకర్తలు పవన్? కల్యాణ్? పర్యటన కోసం ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన ఎన్నికలో జనసేన ప్రచారం రథం వారాహికి పూజలు కూడా కొండగట్టులో నిర్వహించారు. ఎన్నికల ముగిసిన తర్వాత డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆంజనేయస్వామి మాలాధారణ చేశారు.

# శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో రాత్రి కలకలం

- **గోపురం ఎక్కి వ్యక్తి హల్‌చల్**



**టి మీడియా, జనవరి 3 , తిరుపతి :**
తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో రాత్రి కలకలం రేగింది. స్వామివారికి ఏకాంత సేవ ముగిసిన తర్వాత మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి భద్రతా సిబ్బంది కళ్లుగప్పి ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. విజిలెన్స్, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యేలోపే ఆలయ గోడ దూకి లోపలికి చేరుకున్నాడు. మహాద్వారం లోపల ఉన్న గోవిందరాజస్వామి ఆలయ గోపురం పైకి ఎక్కి కలశాలను లాగేందుకు ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న తిరుపతి ఈస్ట్ పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని 3 గంటల పాటు అతడిని కిందకు దింపేందుకు తీవ్రంగా శ్రమించారు. గోపురానికి నిచ్చెనలు ఏర్పాటు చేసి కిందకు దించారు. అనంతరం అదుపులోకి తీసుకొని ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో ఆలయం గోపురం పైకి ఎక్కిన వ్యక్తి తెలంగాణ నిజామాబాద్ జిల్లా కూర్మవాడకు పెద్దమల్లారెడ్డి చెందిన కుత్తడి తిరుపతిగా పోలీసులు గుర్తించారు. విచారణ అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు.

**నిత్యం సందడిగా కోవెల**
తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం అత్యంత పురాతనమైన ఆలయం. సమున్నత గోపురాలతో, అపురూప శిల్ప కళాసంపదతో అలరిస్తున్న ఈ దేవాలయం 1000 సంవత్సరాలకు పైగా నిత్యం పూజలు అందుకుంటోంది. శయనమూర్తిగా ఉన్న స్వామి వారి దర్శనం అనేక పాపాలను తొలగిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. తిరుమల వెళ్లే యాత్రికులు ఇక్కడ స్వామిని దర్శించుకోవడం సంప్రదాయం ఆనాదిగా వస్తోంది. నిత్యం వేలాదిమంది యాత్రికులతో రద్దీగా ఉండే శ్రీ గోవిందరాజస్వామి కోవెల ఎప్పుడూ సందడి వాతావరణం నెలకొంటోంది.

**స్థల పురాణం**
ఆలయ చరిత్ర తిరుపతి నగరం ఏర్పడక ముందే ఈ ఆలయ నిర్మాణం జరగడం విశేషం. 11వ శతాబ్దంలో చోళ రాజైన కుళొత్తంగ చోళుని పాలన కాలంలో శ్రీమద్ రామానుజాచార్యులు తిరుమల క్షేత్రానికి వచ్చారు. ఆ కాలంలో కొండ దిగువ ప్రాంతంలో కొత్తూరు అనే కుగ్రామం కూడా ఉండేది. తమిళనాడులోని చిదంబరం నుంచి తెప్పించిన గోవిందరాజస్వామి విగ్రహానికి సంప్రదాయకంగా పూజలు నిర్వహించారు. ఆయన గోవిందరాజస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ ఆలయమే ఇది. ఈ ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని నూతన పట్టణం కూడా ఏర్పడింది. అదే అభివృద్ధి చెందిన తిరుపతి మహానగరి. గోవిందరాజులు వెలసినారు కాబట్టి గోవింద రాజపట్టణం అనీ, రామానుజచార్యుల వారు ప్రతిష్టించారు కనుక రామానుజపురం అనీ అప్పట్లో పిలిచే వారు. కాలక్రమేణ ఇది తిరుపతిగా మారింది. తిరు అంటే తమిళంలో శ్రీ అని అర్థం. శ్రీపతి అంటే వేంకటేశ్వరస్వామి అని కూడా అర్థం. ఈ ఆలయం ప్రహరీ గోడలపై పలు శాసనాలు కనిపిస్తాయి. ప్రధాన గోపురం వద్ద శిల్పకళ అందర్నీ ఆకర్షిస్తుంది. ఆలయానికి ఉత్తరంగా ఉన్న మ్యూజియంలో అనేక శిల్పకళా రీతులనూ చూడవచ్చు.

**ఎలా చేరుకోవచ్చు**
తిరుపతికి దేశంలోని అన్ని ప్రాంతాలతో రవాణా సౌకర్యం ఉంది. తిరుమలకు వెళ్లే యాత్రికులు తిరుపతిలోని స్వామివారిని దర్శించేందుకు అన్ని సౌకర్యాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కల్పించింది. తిరుపతి రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే శ్రీగోవిందరాజస్వామి ఆలయం ఉంది. అలాగే ప్రధాన బస్ స్టాండ్ నుంచీ ఆలయానికి చేరుకోవచ్చు. రేణిగుంట విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి వివిధ వాహనాలతో శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకునే సదుపాయం కూడా ఉంది.

# జాతీయస్థాయి రుమటాలజీ సదస్సు

- **హాజరైన 400 మంది**



**టి మీడియా, జనవరి 3 , హైదరాబాద్ బ్యూరో :**
ఆర్థరైటిస్?, ఆస్టియో ఆర్థరైటిస్?, లూపస్?, ఆటోఇమ్యూన్? వ్యాధులు తదితర రుమటాలజీ సమస్యలకు ప్రపంచవ్యాప్తంగా అనేక కొత్త రకాల చికిత్స పద్ధతులు వస్తున్నాయి. ఈ సరికొత్త పద్ధతుల గురించి రుమటాలజిస్టులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రోగులకు సాంత్వన కలిగించేందుకు ప్రయత్నించడం ముదావహమని కిమ్స్? ఆసుపత్రి ఛైర్మన్?, మేనేజింగ్? డైరెక్టర్? డాక్టర్? బొల్లినేని భాస్కర్?రావు తెలిపారు. ఈ నేపథ్యంలో కిమ్స్? ఆసుపత్రి ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగే క్లినికల్? రుమటాలజీ కానారేన్స్? సీఆర్?సీ 2026 సదస్సును కిమ్స్? ఎండీ? భాస్కరరావు ప్రారంభించారు.

**దేశ నలుమూలల నుంచి 400 మంది రుమటాలజిస్టులు :** దేశం నలుమూలల నుంచి 400 మందికి పైగా రుమటాలజిస్టులు ఈ సదస్సుకు హాజరయ్యారు. రెండేళ్లకు ఒకసారి మాత్రమే నిర్వహించే ఈ సదస్సులో ప్రధానంగా అనుభవజ్ఞులైన రుమటాలజిస్టులు అత్యంత సంక్లిష్టమైన కేసుల విషయాలపై చర్చించారు. ఆ తర్వాత సదస్సులో పాల్గొన్న అందరికీ ఈ తరహా కేసులకు ఎలా చికిత్స చేయాలన్న విషయాలను సోదహరణంగా వివరించారని భాస్కర?రావు పేర్కొన్నారు.

సీఆర్?సీ 2026 ప్రత్యేకతలో ఇమేజ్? పోటీ కొత్తగా చేరింది. ఈ సదస్సులో పాల్గొన్న పలువురు ఈ అంశంలో చాలా చురుగ్గా పాల్గొన్నారు. అలాగే సదస్సుకు తమ సృజనాత్మక కోణాన్ని జోడించారు. అదనంగా భారతదేశం నలుమూలల నుంచి 269 కేసుల సారాంశాలను సమర్పించారు. ఇక్కడ ఉన్న ప్రతి కేటగిరీలో ఎంపిక చేసిన ముఖ్యమైన కేసులను కానారేన్స్? సెషన్లలో చర్చించారు. ట్రైనీల కోసం రుమటాలజీ క్విజ్? : సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వీరవల్లి శరత్ చంద్ర మౌళి, సీఆర్‌సీ 2026 సైంటిఫిక్ ఛైర్ డాక్టర్ వినోద్ రవీంద్రన్ నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్, యాంకైలోజింగ్ స్పాండిలైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్, వాస్కులైటిస్, బాల్య ఆర్థరైటిస్, అరుదైన రుమాటిక్ కండిషన్ల వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో ట్రైనీల కోసం రుమటాలజీ క్విజ్ సైతం నిర్వహించారు. దీని ద్వారా యువ రుమటాలజిస్టులకు వారి జ్ఞానాన్ని పరీక్షించడానికి ఆకర్షణీయమైన వేదికగా మారింది. సదస్సు ప్రారంభోత్సవంలో కిమ్స్ ఆసుపత్రి సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు, డా. బి. శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, మినిస్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డా. వినోద్ రవీంద్రన్ ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్, సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రి రుమటాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్రమౌళి, హైదరాబాద్ రుమటాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కిరణ్ తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

# వ్యాయామ టీచర్‌కు అరుదైన గౌరవం

- **వాలీబాల్ టీమ్‌కు మేనేజర్‌గా ఎంపిక**



**టీ మీడియా,జనవరి 3,ధర్మారం:**
వ్యాయామ ఉపాధ్యాయుడికి అత్యున్నత జాతీయ స్థాయి గౌరవం దక్కింది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం ఆదర్శ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బైకనీ కొమురయ్య,తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ క్రీడల్లో కీలక పాత్ర పోషించనున్నారు. క్రీడా రంగంలో ఆయన కృషికి గుర్తింపుగా,హిమాచల్ ప్రదేశ్‌లోని పాంటా సాహిబ్‌లో ఈ నెల 5 నుండి 9వ తేదీ వరకు జరగనున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) జాతీయ స్థాయి అండర్-14 బాలుర వాలీబాల్ జట్టుకు అసిస్టెంట్ కోచ్ మేనేజర్ గా ఆయనఎంపికయ్యారు. విజయాల బాటలోకొమురయ్య గతంలో క్రీడల పట్ల కనబరిచిన అపారమైనఅంకితభావం, ఎంతోమంది విద్యార్థులను జాతీయస్థాయిక్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఆయన పోషించిన పాత్ర ఈ అరుదైన అవకాశందక్కడానికి కారణమయ్యాయి. తెలంగాణ స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఉషారాణి, పెద్దపల్లి జిల్లా సెక్రటరీ కే.లక్ష్మణ్ ఈ ప్రతిష్ఠాత్మక ఎంపికనుధ్రువీకరించారు. జాతీయ వేదికపైతెలంగాణ జట్టుమేనేజర్‌గా వ్యవహరించనున్న కొమురయ్యకు టీ మీడియా పత్రిక రిపోర్టర్ గౌరి ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. కొమురయ్య ఎంపికపట్ల ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్రాజ్‌కుమార్, సహఉపాధ్యాయులు, సిబ్బందిహర్షంవ్యక్తంచేస్తూ, ఈఎంపికపాఠశాలక గర్వకారణమని పేర్కొన్నారు.

# కట్టుబాటు ఉల్లంఘనలకు తక్షణ చర్యలు

- **జిల్లా ఎస్పీ డి,వి శ్రీనివాస్ రావ్ ఐపీఎస్**

**టీ మీడియా, జనవరి3, టేక్మాల్ ప్రతినిధి:**
మెదక్ జిల్లాలో టేక్మాల్ మండల పరిధిలోని ప్రజా భద్రత, యువత రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టబడ్డాయి. జిల్లా ఎస్పీ డి,వి శ్రీనివాస్ రావ్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం,డాగ్ స్క్వాడ్ అధికారులు టేక్మాల్ మండల్ ఎస్ ఐ, అరవింద్ కుమార్ మరియు సిబ్బంది కలిసి టేక్మాల్ బస్టాండ్ చౌరస్తా పరిధిలోని కిరణా షాపులు, కల్లు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఏవైనా మత్తు పదార్థాలను, గంజాయి, నకిలీ మందులు లేదా నిషేధిత డ్రగ్‌లు,విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించడమే ప్రధాన ఉద్దేశ్యం. స్థానిక దుకాణాల యజమానులను కఠినంగా హెచ్చరించి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పనిసరిగా



ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. డాగ్ స్క్వాడ్ తనిఖీ క్రమంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థాల ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై ప్రత్యేకంగా వివరించారు. పోలీసులు గుర్తించిన ఏవైనా ఉల్లంఘనలు వెంటనే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా యువతను మత్తు పదార్థాల ప్రభావం నుండి రక్షించడమే కాకుండా, ప్రజలలో చట్టాన్ని గౌరవించాలనే సందేశాన్ని కూడా స్పష్టంగా ప్రసారం చేసింది. స్థానికులు, వ్యాపారులు కూడా పోలీసుల ఈ చర్యలను స్వాగతిస్తూ, చట్టపరమైన నియమాలు పాటించడంలో మద్దతు వ్యక్తం చేశారు. మొత్తానికి, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఈ ఆకస్మిక తనిఖీ ద్వారా ప్రజా భద్రత, నిషేధిత డ్రగ్‌ల విక్రయ నియంత్రణలో కఠినతతో ముందుకు సాగుతున్నదని స్పష్టం చేసింది.

# అయ్యప్ప స్వామిపూజలో ఎంపీ



**టీ మీడియా ,జనవరి 3, ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో పూజ కార్యక్రమం పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి లలిత శ్రీహరి, మహబూబ్నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణ. అయ్యప్పస్వామి ఆలయంలో మంత్రి సతీమణి లలిత శ్రీహరి జిల్లా ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి కలుశం మూసి అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత మండల అయ్యప్ప స్వాములు, గ్రామ మహిళా భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయం




**టీ మీడియా, జనవరి 3, చిన్నంబావి :**
వనపర్తి జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమ్మి కూడింపులు నివారించడం లక్ష్యంగా జనవరి 01 నుంచిపి ఫిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్%--%1861 నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్, ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో ఎవరైనా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటులేదు అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయి. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటాం. జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందండి. ప్రజల సహకారం వల్లనే శాంతి భద్రతలు నిలుస్తాయి. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జయంతి



**టీ మీడియా, జనవరి 3, చిన్నంబావి:**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాక జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు రమణమ్మ, అలివేలమ్మలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు,సర్పంచ్,ఉపసర్పంచ్,లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాక జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు జి. హెచ్.ఎం. రమణమ్మ, అలివేలమ్మ, పి. షబానా బేగం, శివలీల, పుష్పావతమ్మ, భరత్, యాదయ్య, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి



**టీ మీడియా, జనవరి 3,ఎండపల్లి:**
మండలంలోని కొండాపూర్ గ్రామంలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారంఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు కరీంనగర్ కోర్టు ప్రభుత్వ ప్లీడర్ జనగామ నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి,ఉప సర్పంచ్ తనుగుల విజయ్,హెడ్మాస్టర్ మల్లికార్జున్, ఉపాధ్యాయులులచ్చయ్య ,రవీందర్, సంపత్, వనిత, న్యాయవాదులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బల్దియా పీఠం మనదే అవ్వాలి

- **పుర పోరుకు పార్టీల సమాయత్తం**




**టి మీడియా, జనవరి 3 , హైదరాబాద్ బ్యూరో :**
పురపాలక సంఘాల పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం ముసాయిదా ఓటరు జాబితాను వార్డుల వారీగా అధికారులు ప్రకటించి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు బల్దియాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అవసరమైన వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు క్షేత్ర స్థాయిలో బలమున్న అభ్యర్థులను గుర్తించే పనిలో పార్టీల ముఖ్యనేతలు సర్వేలు చేపడుతున్నారు.

**ఎన్నికలు పార్టీ గుర్తులతో**
పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులు లేకుండా జరిగాయి. పురపాలక సంఘాల ఎన్నికలు పార్టీల గుర్తులమీదనిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్?ఎస్?, బీజేపీలు ఈ పోరును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెజార్టీ బల్దియాల్లో జెండా ఎగుర వేసేందుకు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షులపైనే ఈ బాధ్యతలు మోపాలని నిర?యించినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పార్టీ బాధ్యులను సమన్వయం చేసుకొని పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు అవసరమైన కసరత్తు చేపట్టాలని రెండు రోజుల కిందట పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్ డీసీసీలకు ఆదేశాలు జారీచేశారు. ఈ ఎన్నికల ఫలితాలను డీసీసీల పనితీరుకు ప్రామాణికంగా తీసుకుంటామని వెల్లడించినట్లు తెలుస్తోంది.
బీఆర్?ఎస్? ముఖ్య నేత హరీశ్?రావు బల్దియా ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అత్యధికంగా ఐదు పురపాలికలున్నాయి. వీటిలో గెలుపొంది సత్తా చాటేందుకు అవసరమైన ఏర్పాట్లు మొదలుపెట్టారు. బలమైన నేతలకు క్షేత్రస్థాయిలో పని చేసుకోవాలని సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఇందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. బీజేపీ సైతం అన్ని పురపాలికల్లో పోటీ చేసి మెజార్టీ కౌన్సిలర్లు గెలిపించేందుకు అవసరమైన కసరత్తు చేస్తోంది.

**మూడు జిల్లాలో ఓటర్ల సంఖ్య**
సంగారెడ్డి జిల్లాలో 11 పురపాలికలు, 256 వార్డులు, 3,54,167 ఓటర్లు ఉన్నారు.
సిద్దిపేట జిల్లాలో 4 పురపాలికలు, 72 వార్డులు, 1,01,090 ఓటర్లు ఉన్నారు.
మెదక్? జిల్లాలో 4 పురపాలికలు, 75 వార్డులు, 87,615 ఓటర్లు ఉన్నారు.
జనవరి మూడో వారం నాటికి సిద్ధంగా : రాష్ట్రంలో కొన్ని రోజుల క్రితం గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఆ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో అధికార పార్టీ కాంగ్రెస్ ఉత్సాహంగా? ఉంది. ఇదే దూకుడుతో రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. విద్యార్థులకు పరీక్షల సీజన్? మొదలయ్యేలోపు అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తోంది. జనవరి మూడో వారం నాటికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్?కు సూచించినట్లు సమాచారం. సర్కారు సూచనల మేరకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు సైతం మొదలుపెట్టారు.

**20వ తేదీలోగా నోటిఫికేషన్**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ సిద్ధమైంది. ఈ నెల 11 లేదా 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు మొదలుపెట్టాయి. గడువు ముగిసిన 117 మున్సిపాలిటీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర?యించింది. ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది. ఈ నెల 10న తుది జాబితా వెలువరిస్తుంది. దీంతో ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఒకవేళ సంక్రాంతి పండగ, సెలవుల కారణంగా కుదరకపోతే 20న విడుదల చేస్తారు. ఇందుకు అనుగుణంగా, మిగతా ప్రక్రియ సజావుగా సాగేలా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సిద్ధమవుతోంది.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**టీ మీడియా, జనవరి 3, పెద్దపల్లి:**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం%--%2026 సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు పాల్గొనిఅనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు మీద పాటించాల్సిన ట్రాఫిక్ సంకేతాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా వివరించారు. అలాగే విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని ప్రోత్సహించారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, కేవలం ట్రాఫిక్ సిబ్బందే కాకుండా ప్రతి వ్యక్తి స్వీయ సంరక్షణనియమాలుపాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎలా చెల్లాచెదురు అవుతున్నాయో హృదయాన్ని తాకే విధంగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్ ,వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్‌లు

(మొదటిపేజీ తరువాయి...)

లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని పేర్కొన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు తప్పకుండా అందిస్తామని, జనజీవన స్రవంతిలో కలిసిన వారికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరు**
బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని అమిత్? షా పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం చెప్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. అయితే 2026 మార్చి 31 తర్వాత గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు మంత్రి అమిత్? షా హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ. 4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి



**టీ మీడియా, జనవరి 3 ,పెబ్బేరు :**
పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ లో భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పులె జయంతిని పెబ్బేరు జెడ్పిహెచ్ఎస్ టీచర్లు విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేశారు స్కూలులో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని సావిత్రిబాయిని స్మరించుకున్నారు ప్రతి ఒక్క మహిళకు ఆమె స్ఫూర్తిగా నిలవాలని టీచర్లు చెప్పారు కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం వి సుమిత్రమ్మ భారతమ్మ కమలమ్మ రాధా రాణి శాంతాబాయి భాగ్య చంద్రిక రాధ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి

**టీమీడియా,జనవరి4,మేడ్చల్:**
భారతదేశతొలిమహిళా ఉపాధ్యాయురాలు. సావిత్రీబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు జీడిమెట్ల డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున డిపో ముందు పూలే సావిత్రి భాయ్ విగ్రహాల వద్ద అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే ని స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకు పోదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మదర్, రీజనల్ సెక్రెటరీ మాచిని క్రిష?, డిపో అధ్యక్షులు కోలా రాజు, సెక్రెటరీ ముద్దం మహేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మహిళా నాయకులు గీతా, కవిత, ఉమాదేవి, రాజేశ్వరి ఇంకా ఇతర నాయకులు పాల్గొన్నారు.